క్లుప్తంగా

కొనసాగుతున్న నిరసన దీక్షలు

భువనగిరిటౌన్: న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సమగ్ర శిక్షా కాంట్రాక్ట్ ఉద్యోగులు చేస్తున్న నిరసన దీక్షలు శనివారం రెండవ రోజుకు చేరాయి. ఈ కార్యక్రమంలో తపస్ జిల్లా అధ్యక్షుడు ఉమా, డీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి భాస్కర్, జిల్లా అధ్యక్షుడు సత్తయ్య, ప్రధాన కార్యదర్శి లక్ష్మీనర్సింహ, మంగా పాండరి, ప్రధాన కార్యదర్శి భాస్కర్ ఉద్యోగులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు

చౌటుప్పల్ రూరల్: మండలంలోని ఆరెగూడెం ,కాట్రేవు గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు దివీస్ పరిశ్రమ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.పాఠశాల ల్లోని విద్యార్థులకు వైద్య పరీక్షలు చేశారు. అనంతరం ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డాక్టర్ నరేష్,ప్రధానోపాధ్యాయులు కె.వేణుగోపాల్,ఆర్.లక్ష్మణచారి, దివీస్ ప్రతినిధులు సాయికృష్ణ,వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

టెక్స్‌టైల్స్ పార్క్‌ను సందర్శించిన విద్యార్థులు

చౌటుప్పల్ రూరల్: చౌటుప్పల్ మండలం దండుమల్కాపురంలోని టెక్స్‌టైల్స్ పార్క్‌లోని మిమి క్రాఫ్ట్ హస్త కళల కేంద్రాన్ని హైదరాబాద్‌లోని అర్పిత ఇనిస్టిట్యూట్ విద్యార్థులు శనివారం సందర్శించారు.ప్రాచీన హస్త కళలైన బాతిక్,స్క్రీన్,బ్లాక్,టై అండ్ డై పద్ధతుల్లో వస్త్రాలపై డిజైన్లు వేయడాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో ఇనిస్టిట్యూట్ అధ్యాపకులు ఎం .సరిత,జె.రచిత.జి.రక్షిత పాల్గొన్నారు.

వృద్ధులకు చేయూత

చౌటుప్పల్ రూరల్: గ్రామాల్లోని వృద్ధుల సంక్షేమం కోసం హెల్పేజ్ ఇండియా సంస్థ పనిచేస్తుందని ప్రాజెక్ట్ ఆఫీసర్ టి.షఢిక్ తెలిపారు.మండలంలోని ఎస్.లింగోటం,మందోళ్ల గూడెం గ్రామాల్లోని వృద్ధులకు సంస్థ ఆధ్వర్యంలో చేతి కర్రలు,వాకర్స్,వీల్ చైర్స్ , బాత్ రూం కుర్చీలు అందజేశారు. కార్యక్రమంలో సంస్థ నాయకులు శంకరయ్య,రాజయ్య,మల్లయ్య,ఢిల్లీ శ్రీలత, స్వప్న పాల్గొన్నారు.

మహాసభలను విజయవంతం చేయాలి

ఆత్మకూరు(ఎం): బీబీనగర్ మండలం కొండమడుగులో ఆదివారం నిర్వహించే టీఎస్ యూటీఎఫ్ జిల్లా 5వ మహాసభలను విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా కార్యదర్శి శ్రీనువాస్, జిల్లా సాంస్కృతిక కార్యదర్శి కట్టా రమేష్ కోరారు. శనివారం మండలంలోని కూరెళ్లలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మిర్యాల దామోదర్ ఆధ్వర్యంలో కరపత్రం విడుదల చేసిన అనంతరం మాట్లాడారు. కార్యక్రమంలో ఎల్లయ్య, రవి, శ్రీను, సోమయ్య పాల్గొన్నారు.

హిందువులపై దాడులను ఖండిస్తూ ర్యాలీ

రాజాపేట : బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులను ఖండిస్తూ హిందూ మహిళా శక్తి ఆధ్వర్యంలో బుల్లెట్ మాధురి నాయకత్వంలో శనివారం మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పబ్బోజు శ్రీనివాస్, బూర్గు రాణి, కటుకం భాగ్యలక్ష్మి, బూర్గు మౌనిక, బోగ నిర్మల, వసంత, కర్రె రమ్య, లావణ్య, రమాదేవి, మాధవి, ప్రవల్లిక, పావని, శృతి, బీజేపీ నాయకులు అశోక్ గౌడ్, రాజు, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

మనోధైర్యం నింపేందుకు కవాతు దోహదం

రామన్నపేట : ప్రజల్లో మనో ధైర్యం నింపేందుకు కవాతు దోహద పడుతుందని ర్యాపిడ్ యాక్షన్‌ఫోర్స్ డిప్యూటీ కమాండర్ వినోద్ గోపాల్ తెలి పారు. శనివారం రామన్నపేట మండలకేంద్రంలో ఆర్ఏఎఫ్ బలగాలు , సివిల్‌పోలీసులు కవాతు నిర్వహించారు. పోలీస్‌స్టేషన్ నుంచి సుభాష్ సెంటర్, పాత బస్టాండ్ మీదుగా అమ్మనబోలు చౌరస్తా వరకు కవాతు కొనసాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు, నేరాల నియంత్రణ కోసం ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ పని చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో స్థానిక సీఐ ఎస్.వెంకటేశ్వర్లు, ఆర్ఏఎఫ్ ఇన్‌స్పెక్టర్లు పుజారి, బి.రాజు ఎస్ఐ పి.మల్లయ్య ఎఎస్ఐ సురేందర్ పాల్గొన్నారు.

న్యాయం చేయాలని ధర్నా

భువనగిరి: మండలంలోని చందుపట్ల గ్రామానికి చెందిన మల్లెల మౌనిక గురువారం ఇంట్లో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. మృతురాలి కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ బంధువులు, గ్రామస్తులు శనివారం భువనగిరి జిల్లా కేంద్ర ఆస్పత్రి సమీపంలో హైదరాబాద్-వరంగల్ జాతీయ రహదారిపై ధర్నా చేశారు. వరకట్న వేధింపులతోనే మౌనిక ఆత్మహత్య చేసుకుందని ఆమె తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు శుక్రవారం భువనగిరి రూరల్ పోలీసులు ఆరుగురిపై కేసు నమోదు చేశారు. శనివారం మౌనిక మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం వాహనంలో మృతదేహాన్ని తరలిస్తుండగా.. కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్తులు అడ్డుకున్నారు. తమకు ఏలాంటి సమాచారం ఇవ్వకుండా పోస్టుమార్టం ఎలా నిర్వహిస్తారని పోలీసులతో వాగ్వాదానికి దిగారు. వారిని పోలీసులు అడ్డుకోవడంతో రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేపట్టారు. పోలీసులు వారితో మాట్లాడి నచ్చజెప్పడంతో ఆందోళన విరమించారు. అనంతరం మౌనిక మృతదేహాన్ని ఆమె భర్తకు అప్పగించారు.

పార్లమెంట్‌లో బీసీ బిల్లు పెట్టాలి

- దేశవ్యాప్తంగా కులగణన చేయాలి
- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య



రహదారి బంగ్లాలో మాట్లాడుతున్న బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య

సాక్షి,యాదాద్రి : పార్లమెంట్‌లో బీసీ బిల్లు ప్రవేశ పెట్టాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. శనివారం భువనగిరి ఆర్అండ్‌బీ గెస్ట్ హౌస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీ లెక్క తేలడానికి దేశ వ్యాప్తంగా కులగణన చేయాలని, పంచాయతీరాజ్ ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కేటాయించాలని డిమాండ్ చేస్తూ దేశ వ్యాప్తంగా ఉద్యమం చేపడుతామన్నారు. అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిన అగ్ర కులాలకు ఒకే రోజులో బిల్లు పెట్టి ఆగమేఘాల మీద 10 శాతం రిజర్వేషన్లు ఆమోదించారన్నారు. అగ్ర కులాలకు రిజర్వేషన్లు పెంచడానికి మూడు రోజుల్లో లోక్ సభ, రాజ్యసభలో రాజ్యాంగ సవరణ చేసి రాష్ట్రపతి సంతకం చేశారు కానీ 50 శాతం జనాభా గల బీద కులాలకు రాజ్యాంగ సవరణ చేయరా.. మన దేశంలో ఇదేం న్యాయమని ప్రశ్నించారు. 30 సంవత్సరాలుగా పోరాడుతున్నా బీసీల బిల్లును కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడంలేదన్నారు. పార్లమెంట్‌లో బీసీ బిల్లు ప్రవేశపెట్టి, చట్ట సభల్లో బీసీలకు 50 శాతం రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలన్నారు. బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలన్నారు. కేంద్ర విద్యా, ఉద్యోగ రిజర్వేషన్లు బీసీల జనాభా ప్రకారం 27 నుంచి 56 శాతానికి పెంచాలని కోరారు. పంచాయతీరాజ్ సంస్థలో బీసీ రిజర్వేషన్లను 22 శాతం నుంచి 50 శాతానికి పెంచాలని, ఈ రిజర్వేషన్లకు రాజ్యాంగ భద్రత కల్పించాలని కోరారు. కేంద్ర స్థాయిలో రూ.2 లక్షల కోట్ల బడ్జెట్‌తో బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటు చేయాలన్నారు. సమావేశంలో నాయకులు గుజ్జ కృష్ణ, పల్లగొర్ల మోదీరాందేవ్, వేముల రామకృష్ణ, నందగోపాల్, ఉదయ్, జయంతి, రవి యాదవ్, పుట్ట వీరేష్, గుండెబోయిన సురేష్, వంశీ, జంగయ్య, బాలస్వామి, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

కాల్వల ద్వారా సాగునీరు అందిస్తాం

- ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య



ఆలేరులో చెరువును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

ఆలేరురూరల్: ఆలేరు ప్రాంతానికి కాల్వల ద్వారా సాగునీరు అందించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య తెలిపారు. శనివారం ఆలేరు మండలం శారాజీపేట, టంగుటూరు, మందనపల్లి, తూర్పుగుడెం గ్రామాలకు కాల్వల ద్వారా చెరువులను నింపేందుకు జలయజ్ఞంలో భాగంగా కాల్వలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలేరు నియోజకవర్గంలో ప్రతి ఎకరాకు సాగునీరు అందించి రైతన్నల కళ్లల్లో ఆనందం నింపేలా చేస్తానని అన్నారు. గంధమల్ల రిజర్వాయర్ నిర్మించేందుకు త్వరలోనే టెండరు పనులు పిలుస్తామన్నారు. ప్రస్తుతం ఉన్న కాలువలను పూర్తి చేస్తున్నామని తెలిపారు. తపాస్‌పల్లి, కొండపోచమ్మ మల్లన్నసాగర్ నవాబుపేట రిజర్వాయర్ ద్వారా గోదావరి జలాలతో 70శాతం చెరువులను నింపామన్నారు. కార్యక్రమంలో నీటిపారుదల జిల్లా అధికారులు, కాంగ్రెస్ నాయకులు ఎజాజ్, శ్రీనివాస్‌రెడ్డి, తుంగ కుమార్, బుగ్గ నవీన్, శ్రావణ్, ఎగ్గిడి శ్రీశైలం, జైనుద్దీన్, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

సీఎంను కలిసిన సురేష్



ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో సురేష్

వలిగొండ : మండలంలోని అరూరు గ్రామానికి చెందిన వెలిమినేటి సురేష్ ఇటీవల జరిగిన యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా గెలుపొందారు. ఈ సందర్భంగా శనివారం సీఎం రేవంత్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి లను మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పలుసం సతీష్‌గౌడ్, పనుమటి గణేష్, నవీన్‌రెడ్డి ఉన్నారు.

నేరాల నియంత్రణే లక్ష్యంగా పనిచేయాలి

- రాచకొండ సీపీ సుధీర్‌బాబు

చౌటుప్పల్: నేరాల నియంత్రణే లక్ష్యంగా పోలీసులు పనిచేయాలని రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్‌బాబు అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి నల్లగొండ జిల్లా పర్యటనలో భాగంగా హైదరాబాద్- విజయవాడ జాతీయ రహదారి మీదుగా తిరుగు ప్రయాణమవడంతో శనివారం బందోబస్తును పర్యవేక్షించారు. ఈసందర్భంగా స్థానిక పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. ఏసీపీ కార్యాలయంలో అధికారులతో సమీక్షించారు. సీపీ వెంట భువనగిరి డీసీపీ రాజేష్‌చంద్ర, ఏసీపీ పటోళ్ల మధుసూదన్‌రెడ్డి ఉన్నారు.

సీఎం కప్ క్రీడా పోటీలు ప్రారంభం



ఆత్మకూర్ (ఎం) మండలం పల్లెర్లలో సీఎం కప్ క్రీడా పోటీలు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు

ఆత్మకూరు(ఎం): సీఎం కప్-2024 క్రీడల్లో భాగంగా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో శనివారం సీఎం కప్ క్రీడలను నిర్వహించారు. పల్లెర్లలో జరిగిన క్రీడలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. శ్రీనువాసరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువ క్రీడాకారులు అత్యంత ప్రతిభను కనబరిచి జిల్లా స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ఎదగాలని సూచించారు. కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు జెట్ట రవీందర్, నరేష్ పాల్గొన్నారు.

బొమ్మలరామారం : జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలోని మర్యాల జెడ్పీ హై స్కూల్‌లో శనివారం సీఎం కప్ క్రీడలను హెడ్మాస్టర్ పగిడిపల్లి నిర్మల జ్యోతి ప్రారంభించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం శ్రీకాంత్, స్వరూప రాణి, సిద్దులు, రాజు, ముఖిద్, రవీశ్వర్, పాల్గొన్నారు.

మోటకొండూర్: మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో గ్రామీణ క్రీడోత్సవాల్లో భాగంగా సీఎం కప్ టోర్నమెంట్‌ను ఎంఈఓ కేతిరెడ్డి రఘురాంరెడ్డి శనివారం ప్రారంభించారు కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మోర బాలగంగాధర్‌రెడ్డి, శ్రీనివాసాచార్యులు, రాజగోపాల్, గఫార్, నాతి మల్లేశం, ప్రభాకర్‌రెడ్డి, భాగ్యశ్రీ ఉన్నారు.

పోటీలను విజయవంతం చేయాలి

చౌటుప్పల్ : ఈనెల 12న జరిగే సీఎం కప్ క్రీడా పోటీలను విజయవంతం చేయాలని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు తెలిపారు. సబ్‌జూనియర్, జూనియర్, సీనియర్ విభాగాలలో కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, ఫుట్‌బాల్‌తోపాటు అథ్లెటిక్ పోటీలు ఉంటాయన్నారు. క్రీడల్లో పాల్గొనే క్రీడాకారులు ఈనెల 11లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. సమావేశంలో కమిషనర్ కె.నర్సింహారెడ్డి, తహసీల్దార్ హరికృష్ణ, వి.బిక్కు, శోభ, లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

మోత్కూరు: మోత్కూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సీఎం కప్ గ్రామీణ, మున్సిపాలిటీ స్థాయి క్రీడా పోటీలను శనివారం మండల ప్రత్యేక అధికారి యాదయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులలో క్రీడా నైపుణ్యాలను వెలికి తీసేందుకే క్రీడా పోటీలను నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ బాలాజీ, శ్రీకాంత్, ఎంఈఓ టి. గోపాల రెడ్డి, యాదయ్య పాల్గొన్నారు.

ఆలయ పవిత్రతకు భంగం కలిగిస్తే ఊరుకోం



వైకుంఠద్వారం వద్ద నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్, బీజేపీ నాయకులు

యాదగిరిగుట్ట: యాదగిరి శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి ఆలయ పవిత్రతకు భంగం కలిగిస్తే ఊరుకోమని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కర్రె వెంకటయ్య, పట్టణ సెక్రటరీ జనరల్ పాపట్ల నరహరి, బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ రచ్చ శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు కర్రె ప్రవీణ్ అన్నారు. యాదగిరి కొండ కింద గల వైకుంఠద్వారం వద్ద ఏర్పాటు చేసిన టీ స్టాల్, స్నాక్ సెంటర్‌ను తొలగించాలని కోరుతూ శనివారం ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నడూ లేని విధంగా కొత్తగా వైకుంఠద్వారం వద్ద రాజకీయ పార్టీ నాయకులకు దుకాణం ఏర్పాటు చేయడం ఏమిటని ప్రశ్నించారు. అధికార పార్టీ నాయకులకు మేలు చేసే విధంగా ఆలయ ఈఓ వ్యవహరిస్తున్నారని విమర్శించారు. కార్యక్రమంలో నాయకులు కొన్యాల నర్సింహారెడ్డి, సయ్యద్‌బాబా, బందారపు మల్లేష్, పలుగుల సురేష్, నరేష్, దావూద్, పాండవుల భాస్కర్, గ్యాదపాక క్రాంతి, గునగంటి బాబురావు, కిట్టు, పవన్ తదితరులున్నారు.

తాజ్‌పూర్‌లో బైకు దగ్ధం

భువనగిరి: గుర్తుతెలియని వ్యక్తులు బైకుపై పెట్రోల్ పోసి తగలబెట్టిన సంఘటన మండలంలోని తాజ్‌పూర్‌లో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన రాంపల్లి అరుణ్‌కుమార్ తన బైకును ఇంటి ముందు రోజు మాదిరిగా ఈ నెల 6వ తేదీన పెట్టాడు. అర్ధరాత్రి తన తల్లిదండ్రులు లేచిన సమయంలో ఇంటి ముందు బైకు మంటలలో ఉన్నట్లు గమనించి కేకలు వేయడంతో వారి కుమారుడు అరుణ్‌కుమార్ లేచాడు. వెంటనే నీటితో మంటలను ఆర్పే ప్రయత్నం చేశారు. అప్పటికే బైకు కొంత భాగం కాలిపోయింది. గ్రామానికి చెందిన వ్యక్తే బైకును తగలబెట్టాడని అరుణ్‌కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

సంస్థాన్‌నారాయణపురం మాజీ ఎంపీపీ మృతి

చౌటుప్పల్ : సంస్థాన్‌నారాయణపురం మాజీ ఎంపీపీ, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు మంచికంటి జనార్దన్ (84) మృతిచెందారు. కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన శనివారం తెల్లవారుజామున చనిపోయారు. విషయం తెలుసుకున్న శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి పట్టణ కేంద్రంలోని జనార్దన్ ఇంటికి వెళ్లి ఆయన మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయనతో తనకు ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. అదే విధంగా సీపీఐకి చెందిన మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్‌రెడ్డి, స్థానిక మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు నివాళులు అర్పించారు. ఎంపీపీగా మండలానికి ఆయన అందించిన సేవలను కొనియాడారు. సాయంత్రం స్థానికంగా అంత్యక్రియలు నిర్వహించారు.

ట్రిపుల్‌ఆర్ భూనిర్వాసితుల ముందస్తు అరెస్ట్



సీపీ సుధీర్‌బాబుతో మాట్లాడుతున్న ట్రిపుల్‌ఆర్ భూ నిర్వాసితులు

చౌటుప్పల్ : ట్రిపుల్‌ఆర్ భూనిర్వాసితులను శనివారం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉమ్మడి నల్లగొండ జిల్లా పర్యటన ముగించుకొని హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారి మీదుగా తిరుగు ప్రయాణమవ్వడంతో ముందు జాగ్రత్త చర్యగా స్థానిక పోలీసులు నిర్వాసితులను అదుపులోకి తీసుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అదే సమయంలో రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్‌బాబు పోలీస్‌స్టేషన్‌కు వెళ్లారు. ప్రతి చిన్న చిన్న నిరసనలు, వీఐపీల పర్యటనలు ఉన్న క్రమంలో తమను పోలీసులు అదుపులోకి తీసుకుంటున్నారని తెలిపారు. తాము తమకు న్యాయం చేయాలని కోరుతున్నామని, హింసామార్గంలో ఆందోళన చేసే వ్యక్తులంకాదని పేర్కొన్నారు. ఎక్కడో పర్యటనలు ఉన్నా ఇక్కడ తమను వేధించే విధంగా చర్యలు తీసుకోవద్దని, ఈ మేరకు ఇక్కడి పోలీసులకు ఆదేశాలు ఇవ్వాలని కోరారు. కాగా, తాము చట్టప్రకాంగానే వ్యవహరిస్తామని, వ్యక్తిగతంగా ఎవరినీ వేధింపులకు గురిచేయమని సీపీ తెలిపారు.

అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు



వలిగొండలో ర్యాలీ నిర్వహిస్తున్న అయ్యప్ప స్వాములు

భూదాన్‌పోచంపల్లి: పట్టణ కేంద్రంలోని శ్రీ అయ్యప్పస్వామి దేవాలయంలో శనివారం సుబ్రమణ్య షష్టి సందర్భంగా స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, పంచామృతాభిషేకం, కలశపూజలు చేశారు. అనంతరం భక్తులకు చిలువేరు బాలనర్సింహ, సుజిత దంపతుల సహకారంతో మహాన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో అయ్యప్పభక్త సమాజం నాయకులు రాపోలు రాంచంద్రం, ఎన్నం శివకుమార్, గంగపురం వెంకటేశం , రేపాక జగన్‌గుప్త, దొంత సుదర్శన్, దోర్నాల గణేశ్,శ్రీనివాస్, నర్సింహ, నర్సింహ పాల్గొన్నారు.

అయ్యప్ప స్వాముల నిరసన ర్యాలీ

వలిగొండ : బంగ్లాదేశ్‌లో హిందువులపై అక్కడి ప్రభుత్వం నిర్వహిస్తున్న దాడికి నిరసనగా మండలంలోని హిందూ సంఘాల ఆధ్వర్యంలో మండల కేంద్రంలో శనివారం అయ్యప్ప స్వాముల ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎల్లంకి మురళి, చిట్టెడి అభితేజ్ రెడ్డి ,బందరపు రాములు ,గుండా సందీప్ ,జంగయ్య, పద్మా రెడ్డి, కుంభం మహేష్ ,మైసొల్ల హరీష్ పాల్గొన్నారు.

అయ్యప్ప స్వాములకు అన్నదానం

వలిగొండ మండల కేంద్రంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో శనివారం అరూరుకు చెందిన బత్తిని నాగేష్ గౌడ్ గురుస్వామి ఆధ్వర్యంలో మాలధరించిన అయ్యప్పస్వాములకు శనివారం అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో గురుస్వామి ఎల్లంకి మురళి స్వామి, రాములుస్వామి, జంగయ్యస్వామి, జగన్ స్వామి, భాస్కర్ స్వామి, వెంకటాచారి, బ్రహ్మచారి తదితరులు పాల్గొన్నారు.

దాతలు ముందుకు రావాలి

- కలెక్టర్ హనుమంతరావు



విద్యార్థినికి బెడ్‌షీట్లను అందజేస్తున్న కలెక్టర్

భువనగిరిటౌన్: వసతి గృహాల్లోని విద్యార్థులకు సహాయ సహకారాలు అందించేందుకు దాతలు ముందుకు రావాలని కలెక్టర్ హనుమంతరావు కోరారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ ప్రభుత్వ హాస్టల్‌లో చదువుతున్న విద్యార్థులకు అందించేందుకు గాను గోపాల్ అగర్వాల్ 3వేల బెడ్‌షీట్స్‌ను పంపిణీ చేశారు. వీటిని శనివారం కలెక్టర్ అన్ని సంక్షేమ శాఖల అధికారులకు అందజేశారు. ట్రైబల్ హాస్టళ్లకు 528, బీసీ వెల్ఫేర్ హాస్టళ్లకు 1007, ఎస్సీ వెల్ఫేర్ హాస్టళ్లకు 100, కేజీబీవీ, మోడల్ స్కూళ్లకు 1365 బెడ్ షీట్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు వీరారెడ్డి, గంగాధర్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, జిల్లా విద్యాధికారి సత్యనారాయణ, జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి జైపాల్ రెడ్డి పాల్గొన్నారు.

ప్రజా పాలన విజయోత్సవాలకు ఏర్పాట్లు

సాక్షి,యాదాద్రి: రాష్ట్రంలో ప్రజా పాలన ఏడాది పూర్తవుతున్న సందర్భంగా ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా పాలన - ప్రజా విజయోత్సవాలు కార్యక్రమానికి విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు కలెక్టర్ హనుమంతరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో సాయంత్రం 6.00 గంటలకు తెలంగాణ సంగీత నాటక చైర్మన్ అలేఖ్య పుంజల బృందంచే కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు పాల్గొటారని తెలిపారు.

బస్సును ఢీకొట్టిన బైక్.. బాలికకు గాయాలు

వలిగొండ: ముందు వెళ్తున్న ఆర్టీసీ బస్సు డ్రైవర్ సడన్ బ్రేక్ వేయడంతో వెనుక నుంచి వస్తున్న బైక్ బస్సును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బాలికకు తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన వలిగొండ మండలం మాందాపురం సమీపంలో శనివారం జరిగింది. చిట్యాల మండలం పిట్టంపల్లికి చెందిన గోపాల్, శిల్ప దంపతులు భువనగిరి నుంచి వలిగొండ వైపు బైక్ వస్తుండగా.. వలిగొండ మండలం మాందాపురం సమీపంలోకి రాగానే ముందు వెళ్తున్న ఆర్టీసీ బస్సు డ్రైవర్ సడన్ బ్రేక్ వేశాడు. దీంతో వెనుక నుంచి వస్తున్న గోపాల్ బస్సును ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో గోపాల్ కుమార్తె రీక్షితకు గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం బాలికను 108 వాహనంలో భువనగిరి ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం హైదారాబాద్‌కు తీసుకెళ్లారు.

రెండు బైక్‌లు ఢీకొని..

భూదాన్‌పోచంపల్లి: రెండు బైక్‌లు ఢీకొనడంతో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన భూదాన్‌పోచంపల్లి పట్టణ కేంద్రంలోని బాలాజీ ఫంక్షన్ హాల్ సమీపంలో శుక్రవారం రాత్రి జరిగింది. మేడ్చల్ జిల్లా ఘట్‌కేసర్‌లోని ఎన్ఎఫ్‌సీ నగర్‌కు చెందిన ఈడెం చంద్రశేఖర్(40) శుక్రవారం సాయంత్రం పోచంపల్లిలోని తన బంధువుల ఇంట్లో జరిగిన శుభకార్యానికి వచ్చాడు. ఫంక్షన్ అనంతరం రాత్రి తిరిగి హైదరాబాద్‌కు స్కూటీపై వెళ్తుండగా.. స్థానిక బాలాజీ ఫంక్షన్‌హాల్ సమీపంలో ఎదురుగా బైక్‌పై వస్తున్న పోచంపల్లికి చెందిన పిట్ట నిరంజన్‌రెడ్డిని ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో చంద్రశేఖర్ తలకు తీవ్రగాయమైంది. నిరంజన్‌రెడ్డికి కూడా గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న ఇరువురి కుటుంబసభ్యులు చికిత్స నిమిత్తం వారిని వేర్వేరుగా హైదరాబాద్‌లోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. తలకు తీవ్ర గాయమైన చంద్రశేఖర్ పరిస్థితి విషమంగా ఉన్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

మహిళా సాధికారతతోనే సమాజ ఆర్థిక ప్రగతి

వలిగొండ : మహిళ సాధికారతతోనే సమాజ ఆర్థిక ప్రగతి సాధ్యమౌతుందని జిల్లా మహిళా సాధికారత బృందం సభ్యులు భార్గవి, నిఖిత అన్నారు. శనివారం జిల్లా మహిళా శిశు, వికలాంగుల వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో వెల్వర్తి సెక్టార్ వేములకొండ అంగన్‌వాడీ కేంద్రంలో మహిళా సాధికారతపై మహిళలతో నిర్వహించిన సదస్సులో వారు పాల్గొని మాట్లాడారు. అత్యవసర సమయల్లో ఉమెన్ హెల్ప్ లైన్ నంబర్లు, చైల్డ్ హెల్ప్ లైన్ నంబర్లు 181,1098, వృద్ధుల హెల్ప్ లైన్ నంబర్ 14587, సైబర్ క్రైమ్ నంబర్ 1930 నంబర్లకు ఫోన్ చేయాలని సూచించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ సువర్ణ పాల్గొన్నారు.

దాడి చేసిన వారిని అరెస్టు చేయాలని ధర్నా

ఆలేరురూరల్: సారబుడ్ల సావిత్రమ్మ లక్ష్మారెడ్డి గోశాలపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు, బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో శనివారం ఎమ్మార్వో కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గోశాలలో ఉన్న ఫర్నిచర్, ఆవులు తాగే గోళాలను ధ్వంసం చేశారని, గోవులకు వేసే మేతను చిందర వందర చేసి గోశాల షెడ్లు కూల్చివేశారని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంగుల శ్రీనివాస్, జిల్లా నాయకులు కందుల శంకర్, క్లెం రాజు, శివకృష్ణ, దయ్యాల సంపత్, పత్తి వెంకటేష్, సందీప్, జట్ట బాలనర్సయ్య, వట్టిపల్లి మొగిలిమల్లయ్య, వస్పరి స్వామి, సంగీ మైసయ్య, నరసయ్య, రాయపురం శ్రీనివాస్, పుప్పాల బీరప్ప పాల్గొన్నారు.

ఎస్ఎల్‌బీసీ, డిండి ప్రాజెక్టుల పూర్తికి ప్రభుత్వం హామీ

- సీపీఐ జాతీయ సమితి సభ్యుడు పల్లా వెంకట్ రెడ్డి

సంస్థాన్ నారాయణపురం: నిర్ణీత సమయంలోపు ఎస్ఎల్‌బీసీ, డిండి ప్రాజెక్టులను పూర్తి చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిందని సీపీఐ జాతీయ సమితి సభ్యుడు పల్లా వెంకట్‌రెడ్డి తెలిపారు. శనివారం సంస్థాన్ నారాయణపురంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించడం అభినందనీయమన్నారు. ఎస్ఎల్‌బీసీ రెండు టన్నెల్ ద్వారా నీటిని అందిస్తామని ముఖ్యమంత్రి చెప్పడం సంతోషకరమన్నారు. డిండి లిఫ్ట్ డీపీఆర్ రూపొందించి పూర్తి చేస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చిందని తెలిపారు. సీపీఐ వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా డిసెంబర్ 26న నల్లగొండ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో ఉజ్జిని రత్నాకర్ రావు, అంజాచారి, కే శ్రీనివాస్, బచ్చనబోని గాలయ్య, దుబ్బాక భాస్కర్, సంజీవ తదితరులున్నారు.

సంక్షిప్త సమాచారం

సీపీఐ బలోపేతానికి కృషిచేయాలి

వలిగొండ : సీపీఐ బలోపేతానికి కార్యకర్తలు కృషిచేయాలని ఆ పార్టీ మండల కార్యదర్శి పోలేపాక యాదయ్య కోరారు. శనివారం వలిగొండ మండలంలోని నరసాపురం గ్రామంలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఎల్లంకి మహేష్, మచ్చగిరి,ఎండి నయీమ్, వడ్డేపెల్లి లక్ష్మమ్మ, కూరెళ్ల దేవేందర్, యాదయ్య, చందు తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌పై ఫిర్యాదు

ఆలేరురూరల్: ఆలేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రాజారాంపై చర్యలు తీసుకోవాలని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు, ఉపాధ్యక్షుడు బోవనగిరి గణేష్ కోరారు. ఆలేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్పెషల్ ఫీజులు పేరుతో విద్యార్థుల వద్ద అదనపు డబ్బులు వసూలు చేస్తున్నారన్న ఆరోపణలపై శనివారం కళాశాలకు వచ్చిన ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశామని తెలిపారు. కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు వడ్డెమాన్ విప్లవ్‌కుమార్, శరణ్య, దీప్తి , గణేష్, నవీన్, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కల్యాణం

భువనగిరి : పట్టణంలోని శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో శనివారం శ్రీ వల్లిదేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కల్యాణం వైభవంగా నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపక చైర్మన్ అయిత రాములు, అధ్యక్షులు నూనె వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఆర్ నరేంద్ర శర్మ పంతులు చేతుల మీదగా స్వామి వారికి అభిషేకాలు, వస్త్రాలంకరణ, పుష్పాలంకరణ, అర్చన తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ కోశాధికారి శ్యాంసుందర్ ఘటాని, చీకటిమల్ల రాములు, పాలకుర్తి వేణుమాదవ్, మంచాల ప్రభాకర్, పూల శ్రీనివాస్, సోమన్న, లక్ష్మయ్య, కరుణసాగర్,వినోద్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

గీత కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని వినతి

ఆలేరురూరల్ : గీత కార్మికులకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరుతూ బీసీ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్‌గౌడ్‌కు శనివారం హైదరాబాద్‌లో గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు అంబాల నారాయణగౌడ్, బైరి మహేందర్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ట్యాంక్ బండ్‌పై పాపన్న విగ్రహం ఏర్పాటుకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు బత్తిని మురహరిగౌడ్, రాష్ట్ర మహిళ కార్యదర్శి మానస, మహేష్, దూడల భాగయ్య పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి

భువనగిరిటౌన్: రెండేళ్లుగా ట్రెజరీల్లో ఆమోదం పొంది పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే విడుదల చేయాలని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి డిమాండ్ చేశారు. శనివారం భువనగిరిలో జిల్లా అధ్యక్షుడు మిర్యాల దామోదర్ అధ్యక్షతన టీఎస్ యూటీఎఫ్ జిల్లా మహాసభల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చావ రవి మాట్లాడుతూ.. రెండేళ్లుగా సెలవు జీతాలు, సప్లిమెంటరీ వేతనాలు, మెడికల్ బిల్లులు, జీపీఎఫ్, పెన్షన్ టీఎస్ జీఎల్ఐ తదితర బిల్లులు విడుదల కాకపోవడంతో ఉద్యోగులు, పెన్షనర్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ముక్కెర్ల యాదయ్య, రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ యాకయ్య, జిల్లా నాయకులు మెతుకు సైదులు, రాజగోపాల్, ముత్యాలు, శ్రీనివాస్, రవికుమార్, స్వామి, సుధర్మారెడ్డి, కరుణాకర్ పాల్గొన్నారు.

20మందిపై కేసు

భువనగిరిటౌన్ : ట్రాఫిక్‌కు అంతరాయం కల్గించారనే అభియోగం మేరకు శనివారం భువనగిరి పట్టణ పోలీస్‌స్టేషన్‌లో 20 మందిపై కేసు నమోదైంది. చందుపట్ల గ్రామానికి చెందిన మల్లెల మౌనిక (29) కుటుంబానికి న్యాయం చేయాలని కోరుతూ ఈ నెల 6వ తేదీన ఆగ్రామానికి చెందిన కొంత మంది భువనగిరి పట్టణంలోని జగదేవ్‌పూర్ రోడ్డుపై ధర్నా నిర్వహించారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించారని పోలీసులు 20మందిపై కేసు నమోదు చేశారు.

ఉప్పునూతల పురుషోత్తంరెడ్డికి నివాళి

మోత్కూర్ : కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి ఉప్పునూతల పురుషోత్తమ్‌రెడ్డి జయంతిని శనివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం మున్సిపల్ కేంద్రంలోని పోతాయి గడ్డ వద్ద ఘనంగా నిర్వహించారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండగోని రామచంద్రు, మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు పైళ్ల సోమిరెడ్డి పురుషోత్తం రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వెంకన్న, నాగేష్, నరసింహ, కోళ్ల రాములు, లెంకల, వేణు, చిరబోయిన కొమురయ్య, పురుగుల, మల్లయ్య, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

భువనగిరిలో భారీ వర్షం

భువనగిరి : భువనగిరి పట్టణంలోలో శనివారం రాత్రి ఉరుములు, మెరుపులతో భారీ వర్షం కురిసింది. రాత్రి 10గంటలకు ప్రారంభమైన వర్షం సుమారు 15నిమిషాల పాటు కురిసింది. వర్షంతో రోడ్లు జలమయం అయ్యాయి. బస్టాండ్ ఆవరణ వరద నీటితో నిండిపోయింది. విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది.

ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ

చౌటుప్పల్ రూరల్: చౌటుప్పల్ మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో శనివారం అధికారులు 15వ విడత మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పనులపై సామాజిక తనిఖీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అడిషనల్ డీఆర్‌డీఓ సురేష్‌కుమార్ హాజరయ్యారు. చౌటుప్పల్ మండలంలోని 26 గ్రామ పంచాయతీల పరిధిలో 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఉపాధి హామీ పనులు చేసిన కూలీల పేర్లు హాజరు పట్టికలో ఉన్నట్లుగా, ఆన్‌లైన్‌లో సరిగ్గా నమోదు చేయకపోవడం వల్ల కూలీలు నష్టపోయారని అధికారులు గుర్తించారు. 26 గ్రామ పంచాయతీల్లో తనిఖీ రిపోర్ట్ ఆడిట్ అర్ధరాత్రి వరకు కొనసాగింది. కార్య క్రమంలో చౌటుప్పల్ ఎంపీడీఓ సందీప్‌కుమార్, డీపీఓ ఉపేందర్, అంబుడ్స్‌మెన్ వీరమల్లు, అసిస్టెంట్ డీపీఓ ఆదిత్య, ఎస్ఆర్పీ గంగరాజు, ఏపీఓ ఈశ్వరయ్య, ఈసీ రమాదేవి పాల్గొన్నారు.